# లవ్ మేకింగ్ మేడ్ డిఫికల్ట్ (4)

(అను మండోదరి ప్రణయ వృత్తాంతము)

---

ప్రాణనాథ బిరాన నను బ్రోవవే—
వచ్చి మెచ్చి కౌగలి నిచ్చి
జర జర సర సర బిర బిర
వచ్చి మెచ్చి కౌగిలి నిచ్చి
నను బ్రోవవే—
ప్రాణ నాథ బిరాన నను బ్రోవవే—

ఇట్లు
మీ మండోదరి వ్రాలు
బ్రహ్మశ్రీ దశకంఠుడుగారు,
రావణాసురుడి కోట,
లంకవీధి, లంక పోస్టు.

పెళ్ళి కాకముందు మండోదరి ఇంతకంటె సింపుల్‌గా ఎలా వ్రాస్తుంది? పంచ కన్యల్లో ఒకత్తె అయిన మండోదరి టెన్ హెడ్స్, టెన్ మవుత్స్ అండ్ హ్యాండ్స్ (పది తలలు, పది నోళ్ళు, పదిచేతులు) కలవాడితో ఎలా సంసారం చేసిందో తల్చుకుంటే గుండె గాబరా అయి

పోతుంది. రావణాసురుడికి పది తలలూ, పది చేతులూ వుండటంవలన ఎప్పుడు ఏ తలలో ఏ బుద్ధి పుట్టేదో, ఏ పని ఏ చేత్తో చేసేవాడో సాక్షాత్తూ మండోదరికయినా మచ్ డిఫికల్టు టు థింక్— మండోదరి తన దాంపత్య జీవితం గురించి "చెప్పని కథ" లేక "విప్పిచెప్పని కథ" అని రాస్తే అది హాట్ కేక్స్ లాగ అందరూ కొని, చదివి ఎంజాయి చేసి వుండేవారు. ఫరెగ్జాంపిల్— మీరే మండోదరి అనుకోండి. మీ భర్త రావణాసురుడుగారనుకొని క్షణం కళ్ళు మూసుకోండి. కళ్ళు మూసు



కున్నారా? ఇప్పుడు మీకేం కనిపించింది—పెళ్ళిపీటలమీద అతను ఏచేత్తో మీకు నెక్ టై (అనగా మంగళ సూత్రం అర్ పుస్తెలతాడు) ముడేస్తాడో ఊహించి చెప్పండి. యు కాంట్ - ఫైల్డ్—స్టాండపాన్ది బెంచి. నెక్స్ట్.... యూ సిల్లీగాళ్.... మీ ముగుడే మిస్టర్ రావణాబ్రామిన్ అయితే మీరతనికి గంధం పూయలేరు— పదిమెడలకి గంధం పూసేసరికి మీకు షిట్టొస్తుంది. అఫ్‌కోర్స్ అతను మిమ్మల్ని కింద పడనివ్వకుండా ఏ చేత్తో పైకెత్తినా మీరు పైకొస్తారు.

మరో మాట — "అబ్బ" తల నొప్పిగావుందే మందూ- అన్నా రనుకోండి. మీ మిస్టర్ రావణాబ్రహ్మగారు, మీ చేతిలో అమృతాంజనం

డబ్బీ వుంటుంది. ఏ తలకి తలకాయనొప్పో మీకెలా తెలుస్తుంది. తల నొప్పి లేని తలకి మీరు మందు పట్టించినట్లయినా అతను తన మూడో నెంబరు కుడిచేత్తో మీ దవడ పగలకొడతాడు. అప్పుడు మీరు హల్లో లక్ష్మణా అన్నారనుకోండి. వాడి పేరెందుకెత్తావని మరో వీశ గుద్దు గుద్దుతాడు ఒకటో నంబరు చేత్తో వీక్మీ్మ్మ్ష. డామిట్ కథ అడ్డం తిరిగిం దని మీరు అశోకవనంలో సీతలా ఏడుస్తారు.

మరో మంచిసంగతి — మీరు తల్లో కుంచెడు పూలెట్టుకుని ముసి ముసి నవ్వులు ఒలకబోస్తూ వయ్యారిభామలా కులుకుతూ వచ్చారనుకోండి. అతను ఏ మొహం పెట్టుకుని ఏ ముక్కుతో వాసన చూస్తాడో మీ తల్లోని పూలను తెలుసుకోవడం మీకో ప్రాబ్లం. మీరు ఒక కిస్ పారీసీ లోపున్న మిమ్మల్నతడు పది ముద్దులెట్టేసుకోగల్డు. కిస్ ఎమ్ = కిస్ టు ది పవరాఫ్ టెన్త్. ఇది సిద్ధాంతమే—థీరీకి మాత్రమే పనికొస్తుంది. మీకున్నది ఒక్కటే మొహం కాబట్టి లిప్స్‌మీదకాని ఒక కాలమందు ఒకే ముద్దు పెట్టుకొనడానికి అవకాశం మాత్రమే వుంది. మిగతా తొమ్మిది మొహాలూ నోరు తెరుచుకుని చూస్తూ వుండవలసింది. రావణాసురుడు గారు పెళ్ళిపీటలమీద కూర్చున్నారనుకోండి - మీరు ఎమ్ అనగా మండో దిరి అతని వధువు. ఎక్కడ కూర్చుంటారు - ఐదు తలకాయలు దాటిం తర్వాత కూర్చుంటారు. మీ భర్త కదాఅని అతన్ని ఆనుకుని కూర్చో టానికి మీకు వీలుపడదు. మీరతడ్ని గిల్లాలన్నా మీ చేతికి అతను అందడు. ఇటువంటి చిక్కడు, దొరకడు హజ్‌బెండ్‌తో ఆవిడ కాపురం చేసినందునే శ్రీమతి ఎం. మహా ప్రతివ్రత అయివుంటుంది. వుండండి— డోంట్ షేక్ వాయిస్— మరో ఆలోచన — పెళ్ళయాక యంగ్ కపుల్స్ అవురావురుమంటూ వుంటారుకదా - దొంగ చూపులు చూసుకుంటూ వుంటారుకదా - అలా హాట్ హాట్‌గా, స్వీట్ స్వీట్‌గా వున్నపుడు బెడ్రూంలోకి మిష్టర్ దశకంఠుడు అస్సలెలాగ ఎంటరయాడు? పది

తలకాయల్తో అడ్డంగా పడగ్గదిలోకి రావటానికి వీలులేదే? బహుశా రావణాబ్రామిన్‌ను ముందు ఒక ఖాళీ ప్రదేశంలో నించోమని షాదరిల్లా నూత్న దంపతులకు శయ్యాగృహ నిర్మాణం ప్రారంభించివుంటాడు. ఇంజనీర్లను మరియు కాంట్రాక్టర్లను పిలిపించి, అప్పుడా బెడ్రూం నిర్మాణం జరిగిన తరువాత పడకగదిలోకి మిస్ మండూ ప్రవేశించగా ఒకర్నొకరు హవ్ డు యుడూ! అని పరామర్శించుకుని వుంటారు. బెడ్రూం నిర్మాణం సంగతి అల్లా వుంచండి. సిద్ధాంతరీత్యా వారు ఒక మంచంమీద పక్కపక్కన పడుకోవటానికి అవకాశంలేదు. పది తల కాయల క్రిందా పది దిళ్లు వేసుకుని ఒక పెద్ద "టీ" ఆకారంలో ఇటో అయిదు చేతులా, అటో అయిదుచేతులా పారేసి పడుకున్న మొగుడి దగ్గర కెళ్ళడానికి అప్రోచ్ ఏదీ? ఏ అటకమించో దిగి రావణాబ్రామిన్ పొట్టమీద కురకాలి. ఏ కుచ్చులతాడు పట్టుకునో.... ఐదురెళ్ళ పది చేతులతో నలిపి పల్లేరుకాడను చేసి పారెయ్యవచ్చు కదా పట్టుదొరికితే - కాని ఆవిడ చటుక్కన గదిలోంచి పారిపోయిందంటే రావణాబ్రామిన్‌కు ఒక్కసారి తలుపు క్రోసుకుని ఆమె వెంట డ్యూయట్లుపాడుతూ తిరగ డానికి తలకాయలడ్డొస్తాయికదా? ఒక సిగరెట్టుపెట్టి కొంటే పదిసిగరెట్లూ ఒక్కసారే అయిపోతాయి. అమ్మబాబోయ్! దశకంఠునికి గడ్డం మాసిం దనుకోండి- ఒక్కసారి పదిగడ్డాలు మాస్తాయి - పది రేజర్లతో పది అద్దాలలోకి చూస్తూ షేవింగు చేసుకోవాల్సిందే. తలకు కొబ్బరినూనె రాసి తల దువ్వనే అన్నాడనుకోండి అ పురుషుడు - పది తలలకూచిక్కు తీసి దువ్వటం మాటలా! మనం ఒక మొగుడికి శనివారంనాడు తలం టోయడానికి హైరయిపోతాముకదా - అవిడ పది తలలకు తలంటోసిం సిందంటే షీ ఈజ్ సర్టెన్లీ ప్రతివ్రతా విత్ గిల్టు లెటర్స్.

మండోదరి మ్యారేజీ అయాక భర్తకు లెటర్ వ్రాస్తే ఈ సంసా

రపు చీకాకులు భోగట్టాలు వ్రాస్తుంది. ఒక ఉత్తరం వ్రాసి దానికి పది కాపీలు తీసి పంపిస్తుంది. పది తలల్తో చదువుకుని పది చేతుల్తో దానికి మళ్ళీ రిప్లయి రాస్తాడా మహానుభావుడు. పది తలల్తో ఆలోచించి పది చేతుల్తో రాసే లవ్‌లెటర్ ఎలా వుంటుంది! అబ్బ - రావణాసురుడి లవ్ లెటర్ గురించి ఆలోచిస్తూంటే బుర్ర "తా తా" మని గిర్రున తిరుగుతూ పేలిపోతోన్నట్లుగా వుంది.

డామ్ యువర్ లవ్ లెటర్-ఒరేయ్ రావణా గెటవుట్ ఫ్రం మై రూమ్.... టెకెవ్ యువర్ పది తలలూ అండ్ పది చేతులు .... నాకున్న ఒక్క బుర్రా పాడై పోయింది.